# వాస్తవం
డెయిలీ.కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
గురువారం
01.01.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)





## మహా కమిషనరేట్‌గా హైదరాబాద్

**72 పీఎస్‌లతో ఏర్పాటు**

**మూడు కమిషనరేట్ల నుంచి కొత్తగా సిటీ పరిధిలోకి..**

**శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు హైదరాబాద్‌లోనే..**

**జోన్ల పేర్లు మార్పు.. కొత్త పీఎస్‌లతో కూర్పు**

**అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం**



**హైదరాబాద్, డిసెంబర్ 31 :**
హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ స్వరూపం మారిపోయింది. గతం కన్నా ఎక్కువ పరిధికి సిటీ పోలీసింగ్ విస్తరించింది. జీహెచ్‌ఎంసీ పునర్ వ్యవస్థీకరించిన నేపథ్యంలో పోలీసింగ్‌కు అనుకూలంగా ఉండేలా హైదరాబాద్‌లో నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేస్తూ హెూం సెక్రటరీ సీవీ ఆనంద్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఇంతకుముందున్న హైదరాబాద్, సైబరాబాద్ పేర్లు అలాగే ఉంచి రాచకొండ పేరును మల్కాజిగిరిగా మార్చి, ఫ్యూచర్‌సిటీ పేరుతో కొత్త కమిషనరేట్‌ను ఏర్పాటు చేశారు. హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్లు , వాటి పరిధి, అందులోకి వచ్చే జోన్లు, డివిజన్లు, పోలీస్‌స్టేషన్ల వివరాలను ఈ నోటిఫికేషన్లలో పేర్కొన్నారు. హైదరాబాద్ సిటీలో ఉన్న జోన్ల పేర్లను మార్చారు. ఇంతకుముందు సీవీ ఆనంద్ హయాంలో సౌత్, ఈస్ట్, వెస్ట్, సెంట్రల్, నార్త్, సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్, ఈమేరకు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ స్వరూపం పూర్తిగా మారిపోయి అతిపెద్ద పోలీస్ కమిషనరేట్‌గా రూపొందింది. ప్రస్తుతం ఉన్న సీపీ సజ్జనార్ మరోసారి అధికారికంగా కొత్త కమిషనరేట్‌కు సిపిగా బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కొన్ని పీఎస్‌ల పరిధి పెంచడంతో పాటు మరికొన్ని ప్రాంతాలను ఆయా పీఎస్‌ల పరిధి నుంచి తొలగించి మరో కమిషనరేట్‌కు కలిపారు. ఇదంతా పోలీసింగ్ సక్రమంగా జరగడానికేనంటూ పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు.

## ప్రళయ్ పరీక్షలు సక్సెస్

**రెండు క్షిపణులను ఒకేసారి పరీక్షించిన డీఆర్‌డీవో**



**న్యూఢిల్లీ:** దేశీయంగా అభివృద్ధి చేసిన 'ప్రళయ్' క్షిపణికి సంబంధించి ప్రయోగ పరీక్షలు సక్సెస్ అయ్యాయి. బుధవారం ఒడిశా తీరంలో ఒకే లాంచర్ నుంచి రెండు క్షిపణులను, వాటి సామర్థ్యాలను విజయవంతంగా పరీక్షించారు. 'ప్రళయ్' అనేది డీఆర్‌డీవో అభివృద్ధి చేసిన అత్యాధునిక, వ్యూహాత్మక బాలిస్టిక్ మిస్సైల్. ధ్వని వేగం కంటే ఐదు రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణించగలదు. అంతేగాక తక్కువ ఎత్తులో ప్రయాణించి, శత్రువుల రాడార్‌లను తప్పించుకోగలదు. అత్యాధునిక నావిగేషన్ వ్యవస్థను కలిగి వుంది. ఏకకాలంలో పలు లక్ష్యాలను ఛేధించేందుకు వివిధ రకాల వార్‌హెడ్స్‌ను మోసుకెళ్లటం దీని ప్రత్యేకత.




# 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ టీకాలు వేయించాలి



డా. కోటిరత్నం

వాస్తవం : తుంగతుర్తి

జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి (DIO) డాక్టర్ కోటిరత్నం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను, వెంపటి మరియు రావులపల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. టీకాల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా పుట్టిన పసిబిడ్డల నుండి ఐదు సంవత్సరాల వయస్సు వరకు ఉన్న పిల్లలందరికీ ప్రభుత్వం సూచించిన విధంగా సకాలంలో, క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని ఆదేశించారు. అప్పుడే పిల్లలకు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్, డాక్టర్ విజయ్ కుమార్, వి.సి.సి.ఎం లతీఫ్, డి.వి.ఎల్.ఎం నవకాంత్, ఆర్.ఎం నరేష్, ఫార్మసిస్ట్ శోభారాణి, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, ఏ.ఎన్.ఎంలు రూప, కమల, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో మెరిసిన కాటారం ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులు



వాస్తవం : కాటారం

కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల విద్యార్థులు వివిధ రంగాలలో ప్రతిభ చాటి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కీర్తి సాధించారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా విభాగాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. హ్యాండ్‌బాల్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పి. రమేష్, బి. సంతోష్, డి. శశిధర్ గోల్డ్ మెడల్స్ సాధించి తమ ప్రతిభను చాటారు. జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో అఖిల్ సిల్వర్ మెడల్ సాధించగా, రాష్ట్ర స్థాయి మిమిక్రీ పోటీల్లో బి. భాస్కర్ బెస్ట్ అవార్డు అందుకున్నారు. అలాగే జిల్లా స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో డి. సందీప్ బ్రాంజ్ మెడల్ సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాధ మాధవి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ యం. వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ డి. బలరాములు, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, గణిత ఉపాధ్యాయుడు జి. నరేష్, పీడీ కూడిమేత మహేందర్, పీఈటీ మంతెన శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్ విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు నమోదు చేయాలి

## ఎరువుల పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలి

## జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## పెద్దూర్ పీఏసీఎస్, సిరిసిల్లలోని ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాప్‌లో తనిఖీలు



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

ఎరువులు కొనుగోలు చేస్తున్న రైతుల పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాప్, పెద్దూర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో బుధవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా ఆయా షాపుల్లో ప్రస్తుతం రిజిస్టర్, స్టాక్ ఎరువుల నిలువలను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని బస్తాల ఎరువులు విక్రయించారో ఆరా తీశారు. ఇప్పటిదాకా విక్రయించిన ఎరువుల, రైతుల పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫెర్టిలైజర్ షాప్ లు ఉదయమే తెరవాలని, సాగుకు అనుగుణంగా ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఎస్ఎఫ్ఐ జెండా ను ఆవిష్కరించిన జిల్లా కమిటీ సభ్యులు కడారి శివ

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించేంత వరకు ఎస్ఎఫ్ఐ పోరాటం ఆగదు




వాస్తవం : వేములవాడ

విద్యార్థి పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వేములవాడ పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వేములవాడ మండల కార్యదర్శి కడారి శివ ట్లాడుతూ.....భారత విద్యార్థి ఫెడరేషన్ 1970 సంవత్సరంలోని కేరళలోని త్రివేంద్ర నగరంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో అధ్యయనం –పోరాటం" నినాదంతో డిసెంబర్ 29,30,31 తేదీలలో 8 మంది తోటి ఏర్పడి నేడు దేశంలోనే 30 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించింది. నేడు దేశంలో చదువుతున్నటువంటి విద్యార్థులందరికీ నాణ్యమైన, శాస్త్రీయమైన ఉచిత విద్య ప్రతి ఒక్కరికి అందాలని ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు.. కానీ నేడు దేశంలో పరిపాలిస్తున్నటువంటి మతోన్మాద బిజెపి పార్టీ విద్యార్థులకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చి అశాస్త్రీయమైన , చరిత్రని వక్రీకరించే విద్యను నేడు విద్యార్థులకు అందిస్తుందని మండిపడ్డారు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన కూడా తాగుబోతులకి మంత్రిని కేటాయిస్తారు తప్ప విద్యాశాఖ కి మంత్రి లేకపోవడం చాలా సిగ్గుచేటని ప్రభుత్వాన్ని విమర్శించారు. తక్షణమే రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించి, పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్ షిప్, ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేసి, సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని మండల కార్యదర్శి కడారి శివ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలలో గ్రంథాలయం పిల్లలకు వరం



వాస్తవం : జగదేవపూర్

ఇటిక్యాల ప్రాథమిక పాఠశాలలో రూమ్ టూ రీడ్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు సమావేశం లో శ్రీమతి దీన రాజలింగం గారు మాట్లాడుతూ చదువు కున్న పిల్లలతోనే ప్రపంచ మార్పు మొదలవుతుందని, చదవడం అలవాటు చేసేవే కథల పుస్తకాలు అని అన్నారు. ఎం ఈ వో శ్రీ సైదులు గారు మాట్లాడుతూ పుస్తకం చేతిలో ఉంటే ప్రపంచమే మన చెంత ఉన్నట్లు అని పుస్తకం మంచి మిత్రుడు అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ నేతి శంకర్ గారు మాట్లాడుతూ రూమ్ టూ రీడ్ వారు మా పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమని సుమారు ఆరు వందల పుస్తకాలు మరియు కూర్చొని చదువుకోవడానికి కావాల్సిన బల్లలు కార్పెట్స్ ఇచ్చి, గది ని చిత్రాలతో పెయింటింగ్ వేసి గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఒకటో తరగతి పిల్లల తల్లిదండ్రులకు రోజూ వారి దినచర్య కాలండర్ ఇచ్చి పిల్లల్ని రోజూ ఇంటివద్ద ఎలా చదివించాలో రూమ్ టు రీడ్ కో ఆర్డినేటర్ శ్రీమతి భవాని గారు తెలియ జేశారు ఇంకా ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్ గారు, పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, మంజుల, భవాని, కరోర్దీన్, అనురాధ, సుశీల, ఇటిక్యాల, నిర్మల్ నగర్ తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# గ్రామాభివృద్ధికి నూతన పాలకవర్గం కృతనిశ్చయం

## సమస్యలే అజెండాగా సాగిన తొలి సమావేశం

వాస్తవం : తుంగతుర్తి

గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం నడుం బిగించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నిర్వహించిన మొదటి సమావేశంలోనే అభివృద్ధి పనులపై పాలకవర్గం తన కృతనిశ్చయాన్ని చాటుకుంది.సమస్యలపై లోతైన చర్చ :ఈ సమావేశంలో ప్రధానంగా గ్రామంలోని తాగు నీటి ఇబ్బందులు, మురుగు కాలువల శుభ్రత, అంతర్గత రహదారుల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ మరియు పారిశుధ్యంపై సుదీర్ఘంగా చర్చించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు.నిర్ణయాలు - ప్రణాళికలు:ప్రాధాన్యత: ప్రజల ప్రాథమిక అవసరాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ నిధుల కేటాయింపు జరపాలని నిర్ణయించారు.పారిశుద్ధ్యం: గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లను నిర్వహించనున్నారు.సమిష్టి కృషి: రాజకీయాలకు అతీతంగా, సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని తీర్మానించారు.ఆదర్శ గ్రామమే లక్ష్యం.ప్రజల సహకారంతో ఈ గ్రామాన్ని మండలంలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని సర్పంచ్ మరియు వార్డు సభ్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేలా పారదర్శకంగా పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు.






# పుట్ట మధు వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

వాస్తవం : కాటారం

పుట్ట మధు ఇటీవల చేసిన వ్యాఖ్యలను కాటారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును రాజకీయాల్లోకి తానే తీసుకొచ్చానని చెప్పడం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. శ్రీపాద రావు మరణానంతరం మంథని నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులందరూ కలిసి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కలిసి శ్రీధర్ బాబును రాజకీయాల్లోకి తీసుకువచ్చారని తెలిపారు.చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుపై పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను కూడా కాంగ్రెస్ నేతలు తప్పుబట్టారు. వైఎస్ఆర్ హయాంలోనే చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు 70 శాతం పూర్తయ్యిందని, ఆ తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం దానిని పక్కన పెట్టి ఇతర ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇచ్చిందని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీధర్ బాబు చొరవతో ఆ ప్రాజెక్టు మళ్లీ ప్రారంభించబడిందని తెలిపారు.శ్రీధర్ బాబు అభివృద్ధిని చూసి ఓర్వలేకే పుట్ట మధు వ్యక్తిగత ఆరోపణలకు దిగుతున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.మంథని నియోజకవర్గంలో శ్రీపాద రావు కాలం నుంచి ఇప్పటివరకు అభివృద్ధి కొనసాగిందని, పేదలకు ఇళ్లు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో శ్రీధర్ బాబు కీలక పాత్ర పోషించారని తెలిపారు. పుట్ట మధు తన పాలనలో చేసిన పనులపై ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.



# సంక్షేమానికి సింగరేణి సంస్థ పెద్దపీట : జిఎంలు

వాస్తవం : రామగిరి

సింగరేణి సంస్థ సంక్షేమానికి ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని,సంక్షేమ కార్యక్రమాలకు ఎప్పుడు వెనుకాడదని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు.స్థానిక జి.యం కార్యాలయ నందు సుమారు 10 లక్షల రూపాయల వ్యయముతో నిర్మించిన మల్టీ పర్పస్ హాల్ ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సంక్షేమానికి ఎప్పుడు వెనకాడదని, జి.యం కార్యాలయానికి వివిధ పనుల పై వచ్చే ఉద్యోగులకు,విశ్రాంత ఉద్యోగులకు,సంస్థ పరంగా నిర్వహించే కార్యక్రమాల కోసం,జి.యం కార్యాలయ ఆవరణలో నిర్మించిన విశాలమైన మల్టీ పర్పస్ హాల్ ను అందరూ కూడా ఉపయోగించుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు,గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి,కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్,ఎస్వోటు జి.ఎంలు యం.రామ్మోహన్,బండి సత్య నారాయణ,ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి,ప్రాజెక్ట్ అధికారి జె.రాజశేఖర్,సివిల్ డిజీఎం రాజేంద్ర కుమార్,విభాగాధిపతులు రాజా రెడ్డి,మురళి కృష్ణ,సుదర్శనం,జనార్ధనరెడ్డి, సురేఖ, ఐలయ్య,రాజేశ్వరి లతో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రగుంటపల్లి సర్పంచ్ ఉపసర్పంచ్ కాంగ్రెస్ కార్యకర్తలు 5000 రూపాయలు రైస్ బ్యాగ్ అందజేత



వాస్తవం : చెన్నూర్ ఆర్ సి

గ్రామంలోని నల్ల లింగయ్య అనే వ్యక్తి చనిపోవడం జరిగింది.బుధవార అనగా 11వ రోజు కాబట్టి గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి 25 కిలోల బియ్యం బస్తా, 5000 రూపాయల నగదు అందించడం జరిగింది. తన ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ వార్డ్ నెంబర్లు సర్పంచ్ ఉ పసర్పంచ్ మేమంతా లింగయ్య ఆత్మకు శాంతి కల గాలని కోరుకుంటున్నారు.

# ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి




## వార్డుల వారిగా బిల్ కలెక్టర్లు, సూపర్ వైజర్లు, బిఎల్ఓలు సమన్వయంతో పనిచేయాలి యుద్ధ ప్రాతిపాదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి

### గజ్వేల్ మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జిల్లా కలెక్టర్ కె. హైమావతి

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ మున్సిపల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో మున్సిపాలిటీ సంబంధించిన ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...100 శాతం ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని బిఎల్ఓ లను ఆదేశించారు. ఆయా వార్డుల వారిగా బిల్ కలెక్టర్ లు, సూపర్ వైజర్ లు, బిఎల్ఓ లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను ఫీల్డ్ స్థాయిలో ఇంటింటి తనిఖీలు వేగవంతం చేయాలని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో రెండు ప్రాంతాల్లో ఓటు ఉన్న వారిపైన దృష్టి సారించి ఒక్క ప్రాంతంలోనే ఓటు హక్కు కల్పించేలా వెరిఫై చెయ్యాలని ఆదేశించారు. ప్రతి రోజు చేసిన మ్యాపింగ్ వివరాలు కంప్యూటర్‌లో అప్లోడ్ చెయ్యాలని తెలిపారు.ఈ మొత్తం ప్రక్రియను యుద్ధ ప్రతిపాదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బాలకిషన్ ను ఆదేశించారు.

# పేరు ప్రతిష్టలు సాధించాలి



## ఏపిఎం నర్సయ్య

వాస్తవం : జగదేవపూర్

మహిళా సంఘాల్లో వివో ఏ లుగా పనిచేసి ప్రస్తుతం సర్పంచులుగా ఎన్నికవ్వడం చాలా అభినందనీయమని గ్రామ అభివృద్ధి సాధించి మంచి పేరు ప్రతిష్టలు తీసు కురావాలని ఏపీఎం నరసయ్య పేర్కొన్నారు. మండలం లోని పలుగుగడ్డ గ్రామంలో వివో ఏ గా పనిచేసిన కన కయ్య ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికవ్వడం అభినంద నీయమన్నారు. అలాగే తిగుల్ గ్రామంలో వివో ఏగా ప ని చేసిన రజిత స్థానిక సంస్థలు ఎన్నికలో గ్రామ స ర్పంచిగా గెలుపొందడం అభినందనీయమన్నారు. బుధ వారం ఐకెపి కార్యాలయంలో ఆత్మీయ సభను ఏర్పాటు చేశారు. సభలో సర్పంచులైన కనకయ్య, రజితలకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పలుగడ్డ గ్రామ సర్పంచ్ కన కయ్య చాలా ఏళ్ల నుంచి గ్రామ వి ఓ ఏ గా పనిచేసి మంచి పేరు సాధించారని తెలిపారు. ఆ గ్రామస్తులు కనకయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం, గ్రామానికి ఆ యన చేసిన సేవలే కారణమన్నారు. ఐదేళ్లపాటు సర్ప ంచిగా మంచి సేవా కార్యక్రమాలతో పాటు గ్రామ అభి వృద్ధి సాధించి మంచి పేరు పొందాలని ఆకాంక్షించారు. అలాగే తిగుల్ గ్రామ సర్పంచి రజిత మూడేళ్లకు పైగా పనిచేసి మంచి పేరు సాధించారని తెలిపారు. మహిళ కు అవకాశం రావడంతో సర్పంచిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టి మహిళ సాధికా రత సాధించాలని సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో సీసీలు సుమ లత, పుష్పలత, అనురాధ, లింగం, బాలకృష్ణ, రవి, నాగరాజు, ఆయా గ్రామాల వి ఓ ఏ లు పాల్గొన్నారు.

# ఎంపీడీవో రామ్ రెడ్డి సేవలు మరువలేనివి



## ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి
## జిల్లా పంచాయతీ అధికారి రవీందర్

వాస్తవం : జగదేవపూర్

జగదేవపూర్ ఎంపీడీవో రామ్ రెడ్డి మండలానికి చేసిన సేవలు మరువలేవని, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, డిఆర్డి ఓ జయదేవ్ ఆచార్యులు పేర్కొన్నారు. మండల ఎంపీ డీవో గా పనిచేసిన రామ్ రెడ్డి పదవి విరమణ సభను బుధవారం జగదేవపూర్ లో ఎస్ వి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హా జరై మాట్లాడుతూ జగదేవ పూర్ మండలానికి ఈవోపీఆ ర్డిగా వచ్చి పదోన్నతిపై ఎంపీడీవో గా ఇతర మండలా ల్లో సేవలందించడం జరిగిందని గుర్తు చేశారు. తిరిగి మళ్లీ జగదేవపూర్ మండలానికి ఎంపీడీవో గా రామిరెడ్డి వచ్చారని వివరించారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని పదవి విరమణ తర్వాత విశ్రాంత జీవితం గడ పాలని కోరారు అలాగే పంచాయతీ శాఖపై సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. అనంతరం ఎఎంసి చైర్మ న్ నరేందర్ రెడ్డి ఎస్సై కృష్ణారెడ్డి మాట్లాడుతూ నిరం తరం పల్లెల అభివృద్ధి కోసం కృషి చేశారని ఏ గ్రామా నికి వెళ్లిన రామిరెడ్డి అందించిన గుర్తుండి పోయేలా బా ధ్యతలను నిర్వర్తించారని చెప్పారు. సమయపాలనకు ఎ ంపీడీవో రామిరెడ్డి చిరునామా లాంటివారని, కిందిస్థా యి అధికారులను, సిబ్బందిని ఇబ్బంది పెట్టకుండా ద గ్గరుండి పనిచేసుకునేలా వ్యవహరించారని గుర్తు చేశా రు. అతని సేవలను జగదేవపూర్ మండల ప్రజా ప్రతి నిధులు ఇతర శాఖల అధికారులు ప్రజలు ఎప్పటికీ మరువలేరని తెలిపారు. అనంతరం నూతన సర్పంచు లు, వివిధ పార్టీల నాయకులు, ఇతర శాఖల అధికారు లు, కార్యదర్శి, మండల సిబ్బంది ఎంపీడీవో రామిరెడ్డికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో తహసిల్దార్ నిర్మల, డిఎల్ పిఓ లత, ఎంపీ ఓ, మొయినుద్దీన్ హౌసింగ్ శాఖ డి ఈ స్రవంతి కవిత ఏ ఈ విశాఖ, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎం పీపీ బాలశంగౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ర వీందర్ రెడ్డి, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రె డ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు మునీర్, సర్పంచుల ఫో రం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు ఎల్లేష్, రాజు, ప్రకాష్, విద్యాధర్, రజిత మల్లేశం, కనకయ్య, పరమేశ్వర్, కుమార్, రజిత, దీన రాజ లింగం, రాజు గౌడ్, మహేష్, సురేష్, బాలయ్య,మహే ష్ యాదవ్, లోలోకర్ రెడ్డి, కార్యదర్శులు తిరు పతి, విక్రం, నరేందర్, రామ్ రెడ్డి, రాజగోపాల్, మల్లేశం, నవీన్, నాగరాజు, ఏవో వసంతరావు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన అనంతారం మోడల్ స్కూల్



వాస్తవం : తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో నిర్వహించిన ఇ న్స్పైర్ అవార్డు - మనక్ డిస్టిక్ లెవెల్ ఎగ్జిబిషన్ & ప్రాజెక్ట్ కాంపిటీషన్ లో తిరుమలగిరి మండలం అనం తారం మోడల్ స్కూల్ విద్యార్థి ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయికి ఎంపికవ్వగా, జిల్లాస్థాయిలో మొదటి బహుమతి పొం దిన అనంతారం మోడల్ స్కూల్ విద్యార్థి ఉదయ్ కు జిల్లా కలెక్టర్ తేజస్ నందనలాల్ పవర్, జిల్లా విద్యాధి కారి చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ నిర్వాహకు లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో మొదటి బహుమతి పొందిన ఉదయ్ కుమారు కు గైడ్ టీచర్ జగన్ నాయక్‌కు మోడల్ స్కూల్ ప్రి న్సిపాల్ డాక్టర్ సంజీవ్ కుమార్, ఉపాధ్యాయులు అభి నందనలు తెలియజేశారు.

# చిత్తారమ్మ జాతర ఏర్పాట్లపై బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని కలిసిన ఆలయ కమిటీ



వాస్తవం : కుత్బుల్లాపూర్ ఆర్ సి

ఈరోజు 132 - జీడిమెట్ల డివిజన్ పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాజులరామా రం చిత్తారమ్మ దేవాలయం కమిటీ సభ్యులు బిఆర్ఎ స్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాద పూర్వకంగా కలిసి తెలంగాణా రాష్ట్ర లోనే పెద్ద జాత రలో ఒకటైనటువంటి జాతర జనవరి 23 నుంచి ని ర్వహించే చిత్తారమ్మ జాతర ఏర్పాట్లపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతర సమయంలో గుడి ఆవరణలో వీధి దీపాలతో పాటు ఫ్లడ్ లైట్ ల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా అంటు వ్యాధులు ప్రబలకుండా గేమాక్సిన్ పౌడర్ చెల్లించడం తోపాటు భక్తులకు వాటర్ ట్యాంకర్లతో మంచినీటిని అందించేలా ఏర్పాట్లు కల్పించాలన్నారు.అనంతరం బి ఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మా ట్లాడుతూ.... హైదరాబాద్ నగరంతో పాటు తెలంగా ణ రాష్ట్రంలోని అతిపెద్ద జాతర్లలో చిత్తారమ్మ దేవాల యం జాతర ఒకటని, ప్రతి ఏడు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జాతరను వైభవంగా,విజయవం తం చేసేందుకు అన్ని ఏర్పాట్లను ఏర్పాటు చేద్దామని, త్వరలోనే అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో స మీక్ష సమావేశం నిర్వహించి జాతర విజయవంతంకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి జాతరను జయ ప్రదం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ క మిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్, కమిటీ సభ్యులు నరసింహా, కూన హరి గౌడ్, డివిజన్ అధ్యక్షులు విజ య్ రాంరెడ్డి, మాజీ పాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, అడ్వకేట్ కమలాకర్,తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి విద్యా సంస్థలలో ముందస్తు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు




వాస్తవం : రామగిరి

స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ హిల్-పోర్ట్ హై స్కూల్,సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలల్లో ము ందస్తు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు కరస్పాం డెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి,ప్రిన్సిపాల్ బర్ల శ్రీని వాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు అందరూ సాం ప్రదాయ దుస్తులలో వచ్చి తమ ఆట పాటలు,నృత్యా ల ద్వారా 2025 సంవత్సరంలో జరిగిన మధుర స్మృతులను తలచుకుంటూ,ఆ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ,2026 నూతన ఆంగ్ల సంవత్సరమునకు స్వాగతం పలికారు.

# పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు నమోదు చేయాలి

**ఎరువుల పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలి**

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**పెద్దూర్ పీఏసీఎస్, సిరిసిల్లలోని ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాప్‌లో తనిఖీలు**



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ఎరువులు కొనుగోలు చేస్తున్న రైతుల పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాప్, పెద్దూర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో బుధవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు.ముందుగా ఆయా షాపుల్లో ప్రస్తుతం రిజిస్టర్, స్టాక్ ఎరువుల నిలువలను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని బస్తాల ఎరువులు విక్రయించారో ఆరా తీశారు.ఇప్పటిదాకా విక్రయించిన ఎరువుల, రైతుల పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ...ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫెర్టిలైజర్ షాప్ లు ఉదయమే తెరవాలని, సాగుకు అనుగుణంగా ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభం



**ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ నమ్మకాన్ని కాపాడుకోవాలి**

**అనతి కాలంలో వ్యాపార పురోభివృద్ధి సాధించాలి**

**ప్రారంభించిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు**

వాస్తవం : భద్రాద్రి కొత్తగూడెం

కొత్తగూడెం పట్టణంలో గల పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు ముత్తూట్ మినీ ఫైనాన్సర్స్ గోల్డ్ లోన్ నూతన బ్రాంచ్‌ను టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాగాసీతారాములు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలను అందిస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆయన సూచిస్తూ అనతి కాలంలోనే వ్యాపార పురోభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు కరీంపాషా ,ఓబీసీ జిల్లా సెక్రెటరీ బొబ్బాల.వెంకట్ యాదవ్,ప్రముఖ న్యాయవాది తెల్లబోయిన.రమేష్, వీరభద్రం,రవి,ఖమ్మం ఏరియా మేనేజర్ ఎం.సందీప్ కుమార్,కొత్తగూడెం బ్రాంచ్ మేనేజర్ ఎనుముల. సత్యనారాయణ , పాల్వంచ బ్రాంచ్ మేనేజర్ రమేష్, డి.ఉదయభాస్కర్,ఖలీల్,పాషా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు .

# అర్హులకు సదరం సర్టిఫికెట్ అందించాలి

**సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్**

**హాజరైన ఇంచార్జి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో క్రమం తప్పకుండా సదరం శిబిరాలు నిర్వహించాలని, అర్హులకు సదరం సర్టిఫికెట్లు అందించాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశించారు. సదరం శిబిరాల నిర్వహణ, యూడీఐడీ తదితర అంశాలపై అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, డీఆర్డీఓలు, అధికారులతో సెర్ప్ సీఈవో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాల వారిగా సదరం శిబిరాల నిర్వహణ, పెండింగ్ అప్లికేషన్ల వివరాల పై ఆరా తీశారు. సెర్ప్ సీఈవో మాట్లాడారు. సదరం శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, దరఖాస్తుదారులకు సమాచారం చేరవేయాలని, వారు ఆబ్సెంట్ కాకుండా చూసుకోవాలని సూచించారు. వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో వసతులు కల్పించాలని సూచించారు. భవనాలు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాల కోసం నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తున్నదని, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వైకల్య నిర్ధారణ పరీక్షల కోసం అవసరమైన వైద్యులను నియమించు కోవాలని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న వారికి వెంటవెంటనే నిర్ధారణ శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లా లో అన్ని ఏర్పాట్లు చేస్తాంప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వైకల్య నిర్ధారణ పరీక్ష కేంద్రంలో అన్ని వసతులు కల్పిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. అప్లికేషన్ లను పెండింగ్ లో లేకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో అదనపు డీఆర్ డీఓ శ్రీనివాస్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, డీపీఎం వంగ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.


నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిఖార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను
కావలెను
రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు
కె.ఆర్
ప్రధాన సంపాదకులు
9618616110


# ఉద్యోగ విరమణ పొందిన జియంకు ఆత్మీయ సన్మానం

వాస్తవం : రామగిరి



జి.యం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉద్యోగ విరమణ పొందిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు,సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకర రావు లను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు,ఏరియాలోని వివిధ గనులు,విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించా రు.ఈ సందర్భంగా జి.యం ఏ.పి.ఏ మాట్లాడుతూ న రేంద్ర సుధాకరరావు సింగరేణి సంస్థలో 40 సంవత్సరా ల 2 నెలల పాటు వివిధ ఏరియాలలో,వివిధ గనులు,వి భాగాలలో,వివిధ హోదాలలో విధేయతతో,అంకితభావం తో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.పలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందా రన్నారు. రామగుండం-3 ఏరియా జీవిత కాలం పెరగ డానికి వారు చేసిన కృషి ఎనలేదని, ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడ పాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన ఆర్.జి-3 జి.యం మాట్లాడుతూ ఏరియాలో జిఎం కార్యాలయం ఎంతో కీలకమని,ఇక్కడ తీసుకునే నిర్ణయాల వలన గనులలో పనులు త్వరతగతిన పూర్తవుతాయని, మీ అందరి సహకారంతో రెండున్నర సంవత్సరాలు ఏరియాలో జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించా నని,అందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు, కృత జ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి,కోట రవీందర్ రెడ్డి,ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్,ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి,ఎస్వోటు జి.యం లు యం. రామ్మోహన్,బండి సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్,విభాగాధిపతులు బి.సుదర్శనం,రాజేంద్ర కుమార్,మురళి కృష్ణ, రాజారెడ్డి,జనార్ధనరెడ్డి,సి.జె.సురేఖ,రాజేశ్వరి, ఐలయ్య,రవి చరణ్,షబ్బీరుద్దీన్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చిన సర్పంచ్ కోడిపల్లి పద్మ రాము



వాస్తవం : కాటారం

కాటారం మండలం దామెర కుంట గ్రామ పరిధిలోని మొండిగూడెం కాలనీలో బోరు మోటర్ చెడిపోవడంతో గత కొద్ది రోజులుగా తాగునీటి సమస్య తీవ్రంగా నెలకొంది. ఈ విషయాన్ని కాలనీవాసులు వార్డ్ మెంబర్ గోనె రాజశేఖర్ దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన ఆయన ఈ సమస్యను సర్పంచ్ కోడిపెల్లి పద్మా రాము దృష్టికి తీసుకెళ్లగా, ఆమె తక్షణమే చర్యలు చేపట్టి కొత్త మోటర్‌ను ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీవాసులకు తాగునీటి ఇబ్బందులు పూర్తిగా తొలగిపోయాయి.ఈ సందర్భంగా కాలనీవాసులు సర్పంచ్ కోడిపెల్లి పద్మా రాము, వార్డ్ మెంబర్ గోనె రాజశేఖర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోసర్పంచ్ కోడిపెల్లి పద్మా రాము,ఉప సర్పంచ్ ముద్దం బాపు యాదవ్,కార్యదర్శి గంగాధర్,వార్డ్ మెంబర్లు గోనె రాజశేఖర్, ప్రవీణ్, సందీప్,కారోబార్ దాము తదితరులు పాల్గొన్నారు.

# హనుమాజీపేటలో చిరుత సంచారం



## భయాందోళనలో గ్రామస్థులు

వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ మండల పరిధిలోని హనుమాజీపేట గ్రామంలో చిరుత పులి సంచారంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.గ్రామ శివారులో చిరుతపులి సంచరిస్తుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు ఆ ప్రాంతంలో సోదాలు నిర్వహించి, లభ్యమైన పాదముద్రలను పరిశీలించారు.అవి చిరుత పులి అడుగులేనని అధికారులు అధికారికంగా ధృవీకరించారు. గత కొన్ని రోజులుగా జిల్లాలోని రుద్రంగి, మరిమడ్ల, వట్టిమల్ల గ్రామాల్లో తిరిగిన చిరుతపులి ఇప్పుడు హనుమాజీపేట పరిసరాల్లోకి రావడంతో ప్రజలు వణికిపోతున్నారు.పొలాలకు వెళ్లే రైతులు, పశువుల కాపరులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు రావద్దని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు.

# జిల్లా పరిధిలో చైనా మంజా పూర్తిగా నిషేధం

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజ విక్రయించినా, వినియోగించినా చట్టరీత్యా చర్యలు తప్పవు



వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ప్రభుత్వం నిషేధించిన చైనా మంజా (నైలాన్ / సింథటిక్ దారాలు) విక్రయం, వినియోగం పూర్తిగా నిషేధించబడిందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.నిషేధాన్ని ఉల్లంఘిస్తు చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో యువత గాలిపటాలను ఎగరవేయడానికి సిద్ధమవుతున్న వేళ, కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, నైలాన్, సింథటిక్ దారాలతో తయారైన ఈ చైనా మంజా మనుషులకు, వాహనదారులకు తీవ్ర ప్రమాదం కలిగించడంతో పాటు ఎగిరే పక్షులకు ప్రాణాంతకంగా మారుతున్నదని, అలాగే పర్యావరణానికి కూడా తీవ్రమైన నష్టం కలిగిస్తున్నదని పేర్కొన్నారు.ఈ ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు జిల్లాలో చైనా మంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.జిల్లాలో చైనా మంజా విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకొని ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుదన్నారు.ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ,చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నివారించి, ఎవరికీ హాని కలగని సాధారణ కాటన్ దారంతో గాలిపటాలను ఎగురవేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే ఎవరైనా చైనా మంజాను విక్రయిస్తున్నా, వినియోగిస్తున్నా డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘన సత్కారం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

శ్రీ చైతన్య పాఠశాల కొంపల్లి-5 వ శాఖ 2024-2025 విద్యా సంవత్సరంలో బోధించిన ఉపాధ్యాయులను గౌరవంగా సత్కరించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం కె.శ్రీనివాసరావు మరియు హై స్కూల్ అకడమిక్ కోఆర్డినేటర్స్ పాల్గొని ఉపాధ్యాయ బృందాన్ని సత్కరించారు.ఏజీఎం కే.శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవితను తీర్చిదిద్దుటకు అహర్నిశలు శ్రమించి విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపుతున్నారన్నారు.వారి అనుభవం పిల్లలకు ఎంతో ఉపయోగపడుతుందని,మంచి మార్కులు సాధించి వారి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకురావాలని తెలిపారు. పాఠశాలలో భోదించే ప్రతి ఉపాధ్యాయుడు అపార అనుభవంతో పాటు అంకిత భావంతో పని చేసే తత్వాన్ని కలిగి ఉండటం వలన నేడు శ్రీ చైతన్య పాఠశాలలు ప్రభంజనాలు సృష్టిస్తుందని తెలిపారు.విద్యార్థులు ఎలాంటి విషయాలకు మరలకుండా చదువుపైన దృష్టి సారించి రాబోవు సమయాన్ని సరిగ్గా ఉపయోగించి పరీక్షల్లో మీ సత్తాచాటాలన్నారు.ఇలాంటి గురువులు మనకు ఉండడం మన అదృష్టం అని తెలిపారు.తను కరుగుతూ ఎందరికో వెలుగులు పంచాడు. తను పలుకుతూ ప్రపంచాన్ని పరిచయం చేశాడు.మాడిపోయే మ్రానును సైతం చిగురించేలా చేసి,తీయని ఫలాలను అందించేలా చేసేవారే ఉపాధ్యాయులు అని ప్రిన్సిపాల్స్ నాగమణి మరియు చందు అన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి జోన్ ఏజీఎం కే శ్రీనివాసరావు,పాఠశాల ప్రిన్సిపల్స్ నాగమణి మరియు చందు హై స్కూల్ కోఆర్డినేటర్స్ చుండూరి రవి మరియు సోమేష్, సీబీఎస్ఈ కోఆర్డినేటర్ రవికుమార్, డీన్ గోవింద్, ఐపిఎల్ ఇన్చార్జి సీతారాం రెడ్డి,ఎం పి ఎల్ ఇంచార్జి సందీప్,ఐకాన్ ఇంచార్జి రాములు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని 2025-2026 విద్యా సంవత్సరంలో శ్రీ చైతన్య పాఠశాలలు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టిస్తుందని అన్నారు.

# మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

## చదువు, భోజనం విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ మండలం పిడిచేడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుధవారం పాఠశాలలో అన్నం, ఆలుగడ్డ టమాటా, పాలకూర పప్పు, గుడ్డు చేసినట్లుగా వంట సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. భోజనం విద్యార్థులకు రెండు రకాల కూరలు ఒకే సారి ప్లేట్లో వెయ్యాలని విద్యార్థులకు ఏది నచ్చితే ఆ కూరతో తింటారని వంట సిబ్బందిని ఆదేశించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు రోజు విద్యార్థుల హాజరు ప్రకారం అన్నం, కూరలు సరిపడినంత చేయాలని ఆదేశించారు. పాఠశాలలలో కామన్ డైట్ మెనూ పాటించాలని విద్యార్థులకు పౌష్టికాహారం రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. ఏ ఒక్క విద్యార్థికి సైతం అన్నం కూరలు సరిపోకపోతే సహించేది లేదని హెచ్చరించారు. ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు చదువు, భోజనం వంట సిబ్బంది భోజనం విషయం లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# యువతకు ఉపాధి కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి వివేక్ వెంకటస్వామి

వాస్తవం : అడ్డగూడూరు

రాష్ట్రంలో యువతకు ఉపాధి అందించడమే లక్ష్యంగా 115 ఏటీసీ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన,గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో ధర్మారం రోడ్డు వెంబడి ఉపాధి శిక్షణ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐటిఐ, ఏటీసీ సెంటర్లకు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. స్థానిక శాసన సభ్యులు మందుల సామేలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఐటీఐల్లో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) రాష్ట్ర అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తేనున్నాయని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో 65 ఐటిఐలను పట్టించుకోలేదని, ఇంటికో ఉద్యోగం ఇస్తానని మోసం చేశారని విమర్శించారు. సుమారు నాలుగు వేల కోట్లతో ఏటీసీలను టాటా భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.గత ఐదు దశాబ్దాలతో పోలిస్తే ఇప్పుడు టెక్నాలజీ పూర్తిగా మారిపోయిందని.. అన్ని రంగాల్లోనూ మార్పులు వచ్చాయని.. ఇప్పుడున్న పారిశ్రామిక అవసరాలకు తగ్గ పరిజ్ఞానాలను యువతకు నేర్పితేనే వారికి ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, ఆ లక్ష్యంతోనే ఐటీఐల్లో ఏటీసీల ప్రారంభించినట్టు వెల్లడించారు. ఇవి సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో రూపుదిద్దుకున్నాయని పేర్కొన్నారు. అసైన్ భూములు పంచిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. ఆమె స్ఫూ



ర్తితో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలు, ఆరోగ్యశ్రీ, మెరుగైన విద్య కోసం యంగ్ ఇండియా పాఠశాలలు స్థాపించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గ్రామ గ్రామాన ప్రజా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఐటిఐ ప్రిన్సిపల్ హరికృష్ణ, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య,స్థానిక సర్పంచ్ పూజారి వనజ సైదులు గౌడ్, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విమల, వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జోజి, మాజీ పిఏసిఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, చంద్రయ్య, విద్యాసాగర్, సోమన్న, టీజీఐఎస్సి డిప్యూటీ జోనల్ మేనేజర్ భవాని, ఇంజనీర్లు అప్పారావు,లక్ష్మి కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు ఏ సమస్య ఉన్నా ముందుంటా...



సీత్యా తండా సర్పంచ్ రాయరపు ఉమారాణి వెంకన్న

వాస్తవం : మాడుగులపల్లి

సర్పంచ్ ఎలక్షన్లలో సీత్యా తండా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆ గ్రామ సర్పంచ్ బుధవారం డి -40 కాల్వ పూడి పోవడంతో సుమారు లక్ష రూపాయల తన సొంత నిధులతో పూడికతీత తీయించడం జరిగిందని సర్పంచ్ రాయారపు ఉమారాణి వెంకన్న తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలకు గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కావాలన్నా కూడా ముందు ఉండి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు,రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మార్పీఎస్ అధినేత



వాస్తవం : తిరుమలగిరి

సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ ను ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కలిశారు. ఆయన వెంట కర్ర రాజేష్ తల్లి కర్ర లలితమ్మను వెంటబెట్టుకొని కలెక్టర్ కు కర్ర రాజేష్ లాకప్ డెత్ కు సంబంధించిన విషయాలన్నీ తెలిపారు. ప్రధానంగా కర్ర రాజేష్ లాకప్ డెత్ కు ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే డిస్మిస్ చేయాలని, వెంటనే అరెస్టు చేయాలని కోరారు. అంతేకాకుండా ఈ సంఘటనలో భాగస్వాములైన పోలీసులందరిని తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. ఇప్పటికే సస్పెండ్ అయిన కోదాడ రూరల్ సీఐ ప్రతాప లింగంతో పాటు మిగతా పోలీసులను తక్షణమే అరెస్టు చేయాలని, నిపుణులైన ఫోరెన్సిక్ డాక్టర్ల బృందం చేత రాజేష్ మృతదేహానికి రీపోస్టుమార్టం చేయించాలని కోరారు. ఈ సంఘటన మీద జ్యుడీషియల్ ఎంక్వయిరీ చేయించాలని కోరారు. ఈ సందర్భంగా సుమారు గంటసేపు కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్ ఓపికగా ఇట్టి విషయానికి స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కర్ర రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తెలిపారు.

# సి-2 క్వార్టర్లలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలి

## జి.యంకు వినతిపత్రం అందించిన సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు

వాస్తవం : రామగిరి

రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని సెంటినరీ కాలనీ లోని సి-2 క్వార్టర్ల లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ-3 జి.యం నరేంద్ర సుధాకరరావు కు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు వినతిపత్రం అందచేశారు. నర్సరీ ప్రాంతంలో సి-2 క్వార్టర్ల గోడను అనుకొని ఉన్న చెత్తను తొలగించాలని,సెంటినరికాలనీ నర్సరీ ఎదురుగా ఉన్న సి-2 క్వార్టర్ల గోడ ప్రక్కకు భారీగా తుమ్మలు,చెత్త చెదారం పేర్కొని పోయి ఉందని,దీంతో మురికి నీరు నిల్వ ఉంటుందని, దీనికి తోడు పాములు,విష కీటకాలు తిరుగుతున్నాయని తెలిపారు.అదే విధంగా ఆర్&ఆర్ కాలనీలో సింగరేణి నిర్మించిన 5 లక్షల గ్యాలన్ల వాటర్ ట్యాంక్ చుట్టు భారీగా తుమ్మలు పేర్కొనిపోయాయని,వెంటనే వీటిని తొలగించాలని కోరారు.సెంటినరికాలనీలోని మార్కెట్ చౌరస్తా నుండి సి-2 క్వార్టర్లకు వెళ్లే రహదారిలో సరైన స్ట్రీట్ లైట్లు లేవని ,స్టేడియం ప్రహరిగోడను అనుకొని ఈ రహదారి చీకటిగా మారిందని,ఈ ప్రాంతంలో నూతన విద్యుత్ స్థంబాలు వేయడమా! లేదా! లైటింగ్ కెపాసిటి పెంచడంపై తమరు దృష్టి సారించాలని కోరారు.సెంటినరికాలనీ సిం



గరేణి నర్సరీ చౌరస్తా వద్ద రాత్రి వేళ తీవ్ర చీకటిగా ఉంటుందని,కావున ఇక్కడ పెద్ద విద్యుత్ పోల్స్ వేయించి నాలుగు వైపులా హైమస్ లైట్లు వేయించగలరని కోరారు. సెంటినరికాలనీ సి-2 క్వార్టర్ల చౌరస్తాలో కూడ చీకటిగా ఉందని,ఆఖరి లైన్ కు రెండు వైపుల కూడ హైమస్ లైట్లు వేయించాలని,ఇక్కడ కూడ పెద్ద విద్యుత్ పోల్స్ వేయించాలని,అదేవిధంగా ఈ కాలనీ నాలుగు వైపులా హైమస్ లైట్లు వేయించాలని,సి-2 నర్సరీ నుంచి ఆఖరిలైన్ లో చీకటిగా ఉందని,కావున లైటింగ్ ఏర్పాటు చేయాలనీ,రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో మహిళలకు పూర్తి విద్య కోర్సులు ఏర్పాటు చేయాలని,సీటు క్వార్టర్ లలో మురికి నీరు భారీగా పేర్కొని పోయిందని ఇక్కడ డ్రైన్ నిర్మించాలని కోరారు.పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు.

# తెలంగాణ చౌరస్తాలో హైమాక్స్ లైట్స్ ఏర్పాటు

వాస్తవం : రామగిరి

హైమక్స్ లైటింగ్ ను బుధవారం రామగిరి మండలంలోని పన్నూరు గ్రామపంచాయతీ తెలంగాణ చౌరస్తాలో హైమక్స్ లైట్ ను సర్పంచ్ చిందం మహేష్ ఏర్పాటు చేశారు.ప్రయాణికుల సౌకర్యార్థం నిమిత్తం ఈ లైట్స్ ను ఏర్పాటు చేశామని ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు



చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## నారాయణ షాపింగ్ మాల్ కారు విజేత జోగిపేటకు చెందిన గంజి ప్రభు దంపతులు



వాస్తవం : ఆందోల్

జోగిపేట నారాయణ షాపింగ్ మాల్ లక్కీ డ్రా లో జోగిపేట కు చెందిన వ్యాపారి గంజి ప్రభు దంపతులు కారును గెలుచుకున్నారు. పట్టణంలో గత సెప్టెంబర్ మాసంలో నారాయణ షాపింగ్ మాల్ను ఏర్పాటు చేశారు. అప్పట్లో దీన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అట్ట హాసంగా ప్రారంభించారు. దీనికి చెందిన యజమానులు లక్కీ బంపర్ ఆఫర్ గా కారును ప్రకటించారు. సెప్టెంబర్ నుండి డిసెంబర్ 31 వరకు వెయ్యి రూపాయలు కొనుగోలు చేసిన వారికి ఒక కూపను అందజేశారు ఇదిలా ఉండగా డిసెంబర్ 31న పూర్తవడంతో కూపన్లను బుధవారం షాపింగ్ మాల్ ఆవరణలో ఒక బాక్స్ లో వేసి లక్కీ డ్రా తీశారు. ఈ లక్కీ డ్రాను సింగర్ డాన్సర్ సుష్మ భూపతి, ఇన్స్టాగ్రామ్ యూట్యూబర్ జగదీష్ లు డ్రా తీశారు. ఈ డ్రాలో జోగిపేట పట్టణం వాసవి నగర్కు చెందిన చాముండేశ్వరి కిరణ్ మర్చంట్ యజమాని గంజి ప్రభు దంపతులకు ఈ కారు లేచింది. దీంతో వారిని వినిపించి కారు తాళాలను మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సురేందర్ గౌడ్ సమక్షంలో ఆ దంపతులను సన్మానించి నారాయణ షాపింగ్ మాల్ యజమానులు కారును అందజేశారు.

## రాజకీయాల్లో నాయి బ్రాహ్మణులు ముందుండాలి

### నాయి బ్రాహ్మణ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నాగభూషణం



వాస్తవం : ఆందోల్

రాజకీయ సమీకరణాలలో నాయి బ్రాహ్మణులు ముందుండి ఉనికిని చాటాలని నాయి బ్రాహ్మణ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగభూషణం, పట్టణ అధ్యక్షులు లకుడాలం మాణిక్ ప్రభు, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్యలు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నాయి బ్రాహ్మణ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లకు బుధవారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ కార్యాలయంలో ఆత్మీయ సన్మానం చేసి మాట్లాడారు. మనిషి పుట్టుక నుండి చావు వరకు ప్రతి పనిలో ముందుండే నాయి బ్రాహ్మణులు రాజకీయ రంగంలో మరింత ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. నాటి కాలంలో నాయి లైన నందవంశ రాజులు రాజ్యాలను ఏలారని గుర్తు చేశారు. నిస్వార్థ ముఖ్యమంత్రిగా సేవలందించిన నాయి బ్రాహ్మణ కర్పూరి ఠాకూర్ స్ఫూర్తితో నాయిలందరూ రాజకీయంగా మరింత ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. రాజకీయాలలో అనిచ్చితత్వం కొరబడటం రాజకీయ సమీకరణాల ఆవశ్యకతను సూచిస్తుందన్నారు. జిల్లాలో పోటీ చేసిన నాయి బ్రాహ్మణులు అందరూ గెలుపొందడం పోతులూరి వీరబ్రహ్మం కాలజ్ఞానం మేరకు భవిష్యత్తు రాజకీయాల్లో నాయిలు ముందుంటారని సూచిస్తుందన్నారు. అవకాశం ఉన్న ప్రతి స్థానంలో రాజకీయంగా నాయి బ్రాహ్మణులు పోటీలో ఉండాలని సూచించారు. గెలుపొందిన నాయి బ్రాహ్మణ నాయకులు వృత్తిదారుల ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. సమాజంలో నాయిలు అస్పృశ్యతకు లోను కాకుండా మరింత సంఘటితం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివకాంతం, జిల్లా నాయకులు వీరన్న, సత్యం, ఆంజనేయులు, మురళి, ఉద్యోగ సంఘాల గౌరవ అధ్యక్షులు కిష్టయ్య, సుధామణి, పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, సహాయ కార్యదర్శి మురళి, పెంటయ్య, స్వాగత్ ప్రభు, హనుమంతు, చరణ్, రాము, మండల అధ్యక్షులు, ఉపసర్పంచ్లు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ గుడికి పొంచి ఉన్న ప్రమాదం

### చెట్టు తొలగించిన గ్రామ సర్పంచ్ పోతరాజు భారతి నగేష్, గ్రామ ప్రముఖులు



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రం నుండి రామన్నపేట గ్రామానికి వెళ్లే లొడి చెరువు కట్ట పై వెలిసిన కట్ట మైసమ్మ గుడి కి ప్రమాదం పొంచి ఉంది. పురాతన కట్ట మైసమ్మ గుడి ప్రక్కన చెట్టు భారీ వృక్షంగా పెరిగి ఎండి పోయింది. ఎప్పుడో వృక్షం కూలిపోతుందని, వచ్చి పోయే వారికి ప్రమాదాలు జరుగుతాయనే భయంతో రామన్నపేట గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ పోతరాజు భారతి- నగేష్ గ్రామ ప్రముఖులతో భారీ వృక్షాలను తొలగించేందుకు బుధవారం చర్యలు చేపట్టారు. కట్ట మైసమ్మ గుడిని ఆనుకొని ఉన్న వృక్షాలను తొలగించేందుకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, చెట్టును కటింగ్ మిషన్, జెసిబి మిషన్ తో తొలగించారు. కట్ట మైసమ్మ గుడికి ఎలాంటి నష్టం జరగకుండా చెట్లను తొలగించడంతో గ్రామస్తులు ఊపిరి తీశారు. కట్ట మైసమ్మ గుడి అభివృద్ధి చేసి పున' ప్రతిష్టాపనం చేస్తానని రామన్నపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ పోతరాజు భారతి- నగేష్ తెలుపు తుభక్తులు, దాతలు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## నిరుపయోగంగా ఐకేపీ భవన్

### సిపిఐ రాష్ట్ర సమితి మాజీ సభ్యులుదయానంద రెడ్డి



వాస్తవం : జగదేవపూర్

మండల్లో ఐకేపీ భవన్ నిర్మాణం పూర్తయి సంవత్సరం గడుస్తున్నా దాన్ని ప్రారంభించకపోవడం వల్ల ఆ భవనము నిరుపయోగంగా మారింది. ఎందుకో ఒక సెంటిమెంట్ గా ప్రజా ప్రతినిధులు జగదేవపూర్ మండలానికి రావడానికి భయపడుతున్నారు. శాస్త్రీయంగా ఎంత అభివృద్ధి చెందిన తర్వాత కూడా ఇట్లాంటి విశ్వాసాలతో ఉండడం సరియైనది కాదని నా అభిప్రాయం. అలాగే తీగుల్ గ్రామంలో కూడా సహకార సంఘం ద్వారా గోడౌన్ నిర్మాణం పూర్తయి ఉన్నది ఇది కూడా వెంటనే ప్రారంభించినచో ఏ మహిళా సఘానికి ఇచ్చిన మన సొసైటీ కి కొంత ఆదాయంతో పాటు గ్రామంలో రైతులకు అందుబాటులో ఫర్టిలైజర్ నిల్వ చేయడానికి వీలుంటుంది జగదేవపూర్ లోని ఐకేపీ భవనము అలాగే తీగుల్ గ్రామం లో కూడా వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

## రహదారి విస్తరణకు ముళ్ళ పొదలు,పిచ్చి మొక్కల తొలగింపు



వాస్తవం : రామగిరి

బేగంపేట గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద రహదారి విస్తరణకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించారు.గ్రామ ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా,భక్తులు సులభంగా ఆలయానికి చేరుకునేలా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బేగంపేట గ్రామ సర్పంచ్ మంతెన చంటి,వార్డు మెంబర్ కొత్తూరు వాణి మోహన్ పాల్గొని పనులను పర్యవేక్షించారు. రహదారి శుభ్రతతో పాటు భద్రత కూడా మెరుగుపడుతుందని వారు తెలిపారు.గ్రామాభివృద్ధిలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని,ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.ఈ చర్యపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.


కావలెను

నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
స్వామి చేయకుండా
ఉన్నది ఉన్నట్లుగా రాస్తూ
అనతికాలంలోనే
అశేష పాఠకాదరణ పొంది
నిఖార్సయిన జర్నలిజానికి ప్రతీక
స్వతంత్ర పాత్రికేయానికి చిరునామాగా
నిలిచిన వాస్తవం డిజిటల్ మీడియాకు
రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో
పాత్రికేయులు కావలెను

రిపోర్టర్లు
జిల్లా ప్రతినిధులు

కె.ఆర్
ప్రధాన
సంపాదకులు
9618616110

# పి ఆర్ టీ యూ క్యాలెండర్ ఆవిష్కరణ



వాస్తవం : జగదేవపూర్

జగదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను గౌరవ మండల విద్యాధికారి శ్రీ వీ. సైదులు, పి ఆర్ టి యు టి ఎస్ పత్రికా సంపాదకవర్గ సభ్యులు శ్రీ.గా. రామకృష్ణారెడ్డి గారలు మండల వనరుల కేంద్రంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి ,ప్రధాన కార్యదర్శి =.బొద్దు నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రఘురాములు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నర్సింహ్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీనివాస్ రెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షులు వీ.నగేష్, ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి, పిఆర్టియు సీనియర్ నాయకులు ఖ.జైపాల్ రెడ్డి,.గా.శ్రీనివాస్, వీ.మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది పైసల నాణాలతో 2026 అద్భుత చిత్రం



**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు**

**1988 నాటి అరుదైన అలనాటి నాణాలు**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

నేడు కంటికి కనిపించని నాణాలు, అలనాడు వాడిన అరుదైన చిన్న పది పైసలు 1988 నాటి నాణాలను ఉపయోగించి ఆంగ్ల నూతన సంవత్సరం అయినటువంటి 2026 సంఖ్యను స్వాగతం పలుకుతు అద్భుతంగా చిత్రించి బుధవారం ఆవిష్కరించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఈ ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు తమ వృత్తిలో ఉన్నత శిఖరాలకు ఎదిగి ఉనుకున్న లక్ష్యం చేరుకోవాలన్నారు. భగవన్నామాన్ని స్మరించడం మరిచిపోవద్దన్నారు. శాశ్వతమైన రామ నామాన్ని ప్రతి ఒక్కరు లిఖించి తరించాలన్నారు. ఇలాంటి అద్భుత కళాకండాలని చిత్రించిన రామకోటి రామరాజును పలువురు అభినందనలు తెలిపారు.

# ఆరు తడులకు మూడు నెలలు నీరు

## రోజూ 5000 క్యూసెక్కులు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



వాస్తవం : శంకరపట్నం

దిగువ మానేరు డ్యామ్ నుండి కాకతీయ కాలవకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నీరు విడుదల చేశారు. బుధవారం ఎల్ఎండీ హెడ్ రెగ్యులేటర్ వద్ద సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్సారెస్పీ అధికారులతో కలిసి ఆయన స్విచ్ఛాన్ చేసి నీటి కాలువలోకి విడుదల చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ లోయర్ మానేరు డ్యామ్ కింద గల సాగులో ఉన్న ఆయకట్టు రబీ(యాసంగి) పంటలకు సాగునీరందించాలనే ఉద్దేశంతోనే కాకతీయ కాలువకు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. 3,04,875 ఎకరాల్లో ఆరుతడి పంటలు, 3, 85,820 ఎకరాల్లో తడి పంటలు వెరసి 6,90,695 ఎకరాల ఆయకట్టుకు 45.175 టీఎంసీల నీటి అవసరమని ప్రభుత్వం అంచనా వేసిందన్నారు. అందులో భాగంగానే ఇవాళ్టి నుంచి మార్చి మాసాంతం వరకు ప్రతి రోజు 5000క్యూసెక్కుల చొప్పున నీరు విడుదల చేస్తామన్నారు.ఎల్ఎండీ నుంచి విడుదల చేస్తున్న నీరు మూడు జోన్లలో పరిధిలోని ఆయకట్టుకు సాగునీరందుతుందన్నారు.1వ జోన్ పరిధిలో కరీనగర్ నుంచి మానకొండూర్, హుజూరాబాద్, పరకాల, భూపాలపల్లి, నర్సంపేట, డోర్నకల్, మహబూబాబాద్, వర్ధన్నపేట మండల్లోని 3,51,541 ఎకరాలకు, 2వ జోన్ పరిధిలో వర్ధన్నపేట నుంచి పాలకుర్తి, డోర్నకల్, పాలేరు, మధిర, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ మండలాల్లో 3,39 ,154 ఎకరాలకు నీరందుతుందని ఎమ్మెల్యే వివరించారు. సమానంగా నీటి పంపిణీ కోసం ఆన్ , ఆఫ్ విధానం ద్వారా ఆరు తడులకు 90 రోజులపాటు నీరందిస్తామని ఆయన చెప్పారు. కాకతీయ కాలువ ఆయకట్టు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ పర్యవేక్షక ఇంజినీర్ పి.రమేశ్, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఈ.సదయ్య, సంజన, కిరణ్ కుమార్, డీఈ డి.శ్రీనివాస్, ఏఈలు వంశీధర్, వెంకటేశ్, తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, సమద్, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి, వాల అంజుత్ రావు, ఎల్లారెడ్డి, బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వేతనాలు అమలు చేయాలి

జైపాల్ రెడ్డి

వాస్తవం : రాజేంద్రనగర్

జిహెచ్ఎంసిలో లో విలీనమైన అన్ని విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరికీ జిహెచ్ఎంసి వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. నూతనంగా నార్సింగ్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కృష్ణమోహన్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిసికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయపాల్ రెడ్డి మాట్లాడుతూ. ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జిహెచ్ఎంసి విస్తరణలో భాగంగా నార్సింగ్ సర్కిల్ ఏర్పడిందన్నారు. గతంలో ఉన్న నార్సింగ్, కోకాపేట్, నెక్నాంపూర్, గండిపేట్, మణికొండ మున్సిపాలిటీలు గ్రేటర్ లోకి మారాయన్నారు. గ్రేటర్ లోకి మారిన ఈ ఐదు డివిజన్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు జిహెచ్ఎంసి వేతనాలు చెల్లించాలని



కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన డిసి గ్రేటర్ కమిషనర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్. మల్లేష్, ఏఐటీయూసీ నాయకులు ఎం. శంకరయ్య, ఎం.బాబురావు, డి. బాలరాజ్ పాల్గొన్నారు.

# టి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శిగా దూస మధు నియామకం

వాస్తవం : సిరిసిల్ల

తెలంగాణ టీచర్స్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శిగా దూస మధు బుధవారం నియమితులయ్యారు.సిరిసిల్ల పట్టణం లోని అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఎస్ జి టీ గా పనిచేస్తున్న దూస మధు ని నియమిస్తున్నట్లు టి టి యు రాష్ట్ర అధ్యక్షుడు మునిగాల మణిపాల్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలంపెల్లి ఆదర్శన్ రెడ్డి, టి టి యు రాజన్న సిరిసిల్ల అధ్యక్షుడు కొండి కొప్పుల రవి లు నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.... ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతానని, ప్రభుత్వానికి ఉపాధ్యాయుల గళాన్ని బలంగా వినిపించే విధంగా సంఘాన్ని ముందుకు నడి పిస్తానని తెలిపారు.ఉపాధ్యాయుల హక్కులు,సంక్షేమం ,విద్యా ప్రమాణాల కోసం తెలంగాణ టీచర్స్ యూనియన్ కృషి చేస్తుందని అన్నారు.తన నియామకం కోసం కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు కొండికొప్పుల రవి కి, తనను నియమించిన రాష్ట్ర నాయకత్వానికి మధు ధన్యవాదాలు తెలిపారు.






# తాసిల్దార్ సిఐఎస్ఐ కౌన్సిలర్‌కు నూతన సంవత్సర గ్రీటింగ్స్ అందజేసిన హాస్టల్ విద్యార్థినిలు



వాస్తవం : అందోల్

జోగిపేట ఎస్సీ హాస్టల్ కు చెందిన చిన్నారులు పట్టణ పుర ప్రముఖులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్స్ అందజేశారు . ఇందులో అందోల్ జోగిపేట కు చెందిన అందోల్ తాసిల్దార్ మధుకర్ రెడ్డికి జోగిపేట సీఐ అనిల్ కుమార్ కు, జోగిపేట ఎస్సై పండు కు , అలాగే అందోల్ జోగిపేట మున్సిపల్ 17 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం 2026 లో మనందరి రోజు వారి జీవితంలో విజయాన్ని ఆనందాన్ని సంతోషాన్ని ప్రతి ఒక్క కుటుంబాలకు ఆ భగవంతుడు అందజేయాలని అ దేవుని ప్రార్థించారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



వాస్తవం : రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ దళిత నాయకుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దళిత నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షుడు గుడిసె యాదయ్య, పచ్చ నర్సింగ్ రావు, పంబాల రాజు, అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు సంజీవ, పత్యారా నరసింహ, నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మంగళారం శ్రీనివాస్, కావలి అనంతారం, సునిగంటి పెంటయ్య, పెంద్యాల జంగయ్య, బచ్చల రాజు, నిమ్మల మురళి, వెంకటేష్, సంజు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల దాడిలో విషాదం

## మెట్లపై నుంచి జారిపడి మహిళ మృతి



వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండలంలో బుధవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. లింగాపూర్ గ్రామానికి చెందిన కేసిరెడ్డి విమల (50) తన ఇంటి ముందు సాధారణ పనులు చేసుకుంటున్న సమయంలో అకస్మాత్తుగా కోతుల గుంపు ఆమెపైకి దూసుకొచ్చింది.అవి దాడి చేయడంతో భయాందోళనకు గురైన విమల వాటిని వెళ్లగొట్టేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పట్టు తప్పి ఇంటి మెట్లపై నుంచి కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను సమీప ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో గ్రామం లో విషాదఛాయలు అలుముకున్నాయి. కోతుల బెడద పెరి గిపోతుండటంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ, అ టవీ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# సెల్ ఫోన్ వల్ల లాభాలు ఎన్నో... నష్టాలు కూడా అంతే




వాస్తవం : బాన్సువాడ

సెల్ఫోన్ వల్ల లాభాలతో పాటు నష్టాలు కూడా ఉంటాయని, దానిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని, సెల్ ఫోన్లు తెలివిగా ఉపయోగించడం ఎలా అనే అంశంపై విద్యార్థులు అవగాహన కల్పించారు. పట్టణంలోని వాసవి విద్యాలయం కు చెందిన విద్యార్థులు ప్లగ్ కార్డులు చేతబట్టుకొని, ప్రధాన రహదారిపై పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ పట్టణవాసులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు సెల్ ఫోన్ లకుదూరంగా ఉండాలని, కొందరు సెల్ ఫోను అధికంగా ఉపయోగించి సమయం వృధా చేసుకోవడంతో పాటు, రేడియేషన్ వల్ల ఆరోగ్యం సైతం దెబ్బతింటుందని అన్నారు. సెల్ ఫోన్తో ప్రయోజనాల కంటే సక్రమంగా వినియోగించుకుంటే నష్టాలు కూడా అధికంగా ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ శ్వేత, ఉపాధ్యాయ బృందం, మేనేజ్మెంట్ త్రిమూర్తి నాగరాజు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

